నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 25 మార్చి 2024 10 పేజీలు





పాఠకులకు, మిత్రులకు,
నాయకులకు, శ్రేయోభిలాషులకు
హోళీ పండుగ శుభాకాంక్షలు
సూర్య దిన పత్రిక
కరీంనగర్ యూనిట్
కార్యాలయం



## జంపింగ్ జిలానీలు..
# అధికార పార్టీలోకి పెరుగుతున్న వలసలు




- అధికారం ఎక్కడ ఉంటే అక్కడనే వారు
- పెండింగ్ బిల్లులు.. నామినేటేడ్ పోస్టులు
- అసహనం వ్యక్తం చేస్తున్న పార్టీ నాయకులు

సూర్య, కోనరావుపేట

బెల్లం చుట్టూ ఈగలు వాలినట్టు.. అధికార పార్టీలలోకి వలసలు క్రమంగా కొనసాగుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, ఇతర పార్టీల నుంచి ఆ పార్టీలోకి చేరికలు చోటు చేసుకోగా, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండటంతో ఆపార్టీ నుంచి పలువురు అధికారంలోకి ఉన్న కాంగ్రెస్‌కి వలస కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ అధికార పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి.

2 లో..

### వైభవంగా నరసింహ స్వామి
# తెప్పోత్సవం, డోలోత్సవం

- నరసింహుని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్
- గోవింద నామ స్మరణలతో మారుమోగిన బ్రహ్మ పుష్కరిణి

సూర్య, ధర్మపురి





2 లో..



## ఆనందాల కేళి..
# రంగుల హోళీ..



- నేడు కామదహనం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- రంగుల పండుగకు సర్వం సిద్ధం

సూర్య, జూలపల్లి

2 లో..

## జంపింగ్ జిలానీలు

# అధికార పార్టీలోకి పెరుగుతున్న వలసలు

గతంలో పార్టీల సిద్ధాంతాలకు ఆకర్షితులపై ఆయా పార్టీలపై అభిమానం పెంచుకొని స్వయ ంగా చేరే వారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో అధికారమే పరమావదిగా, సమస్యలతో పార్టీల్లో చేరికలు చోటుచేసుకుం టుండటం గమనార్హం. అధికారంలో ఉన్నన్ని రోజులు రాజభోగాల అనుభవించిన వారు, అధికారం మారడంతో వారు సైతం అధికారంలో ఉన్న పార్టీలోకి మారు తున్నట్టు పలువురి తీరుపై స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అధికారంలో ఉన్నన్ని రోజులు తమ అధికార పార్టీ వాళ్ళం అని విర్రవీగుతూ ప్రభుత్వ ఆఫీసుల్లో పెత్తనం చెలాయించేవారు ఏ సంక్షేమ పథకాలు వచ్చినా కూడా ముందువరుసలో వారే ఉండేవారు. లబ్ది పొందిన వాళ్లలో చాలామంది ఆ అధికారం కోల్పోయిన వెంటనే ఇతర పార్టీలో చేరి మళ్లీ అక్కడ కూడా వారి పెత్తనమే సాగేటట్టు చూస్తున్నారు. పార్టీలో చేరిన వెంటనే సైలెంట్ గా ఉండకుండా అక్కడ కష్టపడ్డ వారిని పక్కకు నెట్టేసి ఆ పార్టీ అధికారం రావడం కోసం అక్కడ పార్టీలోఉన్న కార్యకర్తలు అందరూ రాత్రింబవలు కష్టపడి తమ పార్టీ అధికారంలోకి వస్తే తమదే రాజ్యం అనుకుంటే వాళ్ళని తొక్కిపెట్టి పెత్తనం చేలాయిస్తున్నారు. ఈ విధంగా చూసుకుంటూ పోతే నిజమైన కార్యకర్తకు గుర్తింపు ఉండటం లేదు. కనీసం వారికి మర్యాద కూడా దొరకడం లేదు. గెలిచిన ఎమ్మెల్యేలు సైతం వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు. వారి గోస మాటల్లో వర్ణించలేని విధంగా ఉంది. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేవేరే పార్టీ నుంచి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యతిస్తున్నారని బహిరంగ రహస్యం.

**పెండింగ్ బిల్లులు, నామినేటెడ్ పోస్టులు... .**

చేరికల సందర్భంగా పలువురు తమకు పెండింగ్ బిల్లులకు మోక్షం కల్పిస్తారనే ఆశతో చేరుతుండగా.. మరికొందరు ఏదో ఒక నామి నేటెడ్ పోస్టు దక్కక పోదా అని అధికార పార్టీలోకి క్యూ కడుతున్నట్టు భోగట్టా.

# ఆనందాల కేళి.. రంగుల హోలీ

**సూర్య జూలపల్లి**

**రంగుల పండుగ వచ్చింది.. హెూలీ వేడుకలు సంబురంగా జరుపుకునే వేళ ఆసన్నమైంది. కొన్నిచోట్ల ఆది వారం (నేడు), కొన్నిప్రాంతాల్లో సోమవారం (రేపు) హెూలీని ఆడుకోవడానికి ప్రజలు సన్నద్ధమయ్యారు. ఈ పండుగ పురాణ ఇతిహాసాల్లోనూ చోటు సంపాదించు కుంది. తెలుగు మాసాల్లో చివరిదైన 'ఫాల్గుణ మాసం' అంటే శ్రీమహావిష్ణువుకు మహా ఇష్టమని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ మాసంలోనే స్వామికి ప్రీతిపాత్రమైన లక్ష్మీదేవి ఉద్భవించిందని,అందుకే లక్ష్మీనారాయణుల ఆరాధనకు ఈమాసం అన్ని విధాలా అనుకూలమని చెబుతారు. ఈ వేడుకని జరుపుకొనే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యానికి హానికలి గించే, రసాయనాలు కలిసిన రంగులను వాడొద్దని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే రంగులు పూసుకొని మద్యం సేవించి వాహనాలతో రోడ్లపై విచ్చలవిడిగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు కూడా సిద్ధమయ్యారు.**



చిన్నాపెద్ద ఆడామగ తారతమ్యభేదం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోయే హెూలీ.. హెూలీల రంగ హెూలీ.. అంటూ రంగుల పండుగను ఆనందోత్సవాల మధ్య చిన్నా పెద్దా తేడా లేకుండా జరుపుకుంటారు. ఫాల్గుణ పౌర్ణమి నాటి ఈ ఉత్సవాన్ని మదనోత్సవంగా, వసంతోత్సవంగా వ్యవహరి స్తారు. నేడు హెూలీ పండుగ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు, అభిషేకాలు, అర్చనలు ఆచరిస్తారు. లేలేత చిగుళ్లతో విరబూసిన పూరెమ్మలతో చెట్లన్నీ వసంతరాగాలతో పులకిస్తుండగా... హెూలీ వచ్చేస్తుంది... హెూలీ అనేది రంగుల పండుగ. ప్రాంతాలవారీగా తేడాలుంటే ఉండొచ్చుగాక... జరుపుకునే పద్ధతి మాత్రం దాదాపుగా ఒకటే.పల్లె,పట్టణం,గల్లీ,వాడా ఎక్కడైనా ఈ రంగుల పండుగను జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ పండుగ కేవలం రంగులకే కాకుండా దావతులకు కూడా ప్రధానంగా మారింది. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడుపుతారు. ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజు ఈ పండుగవస్తుంది.గతంలో పండుగకు రెండు రోజుల ముందే స్నేహితులు అందరు కలిసి మోదుగ పూలు తీసుకొచ్చి ఎండ బెట్టి వాటిని నీటిలో నాన బెడితే వచ్చే రంగు చల్లుకునే వారు. లేదంటే మామూలుగా దొరికే సహజ సిద్ధమైన రంగులను అందరం కలిసి ఒకరిపై ఒకరం రంగులు పోసుకుంటూ ఆనందంగా గడిపేవాళ్ళం... నేడు దానికి భిన్నంగా రసాయనాలతో, కోడి గుడ్లతో హెూలీ ఆడటం చూస్తున్నాము.

**కామదహనం ఎందుకంటే..**

ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రోజున 'కామదహనం', ఫాల్గుణ పౌర్ణమినాడు కాముని పౌర్ణమి పేరిట సంబరాలు జరుగుతాయి. లోకకల్యాణం కోసం పార్వతీపరమే శ్వరుల కల్యాణం జరిపించాలని దేవతలు నిర్ణయిస్తారు. పార్వతిదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుడిని కోరుతారు. అలవాటు ప్రకారం శివుడిపైకే మన్మథుడు బాణాన్ని ప్రయోగించి, ఆయనకు తపోభంగం చేస్తాడు. ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు 'కామద హనం' పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి దహనం చేస్తారు.

**పురాణాల ప్రకారం ఉన్న కథ**

పురాణాల్లో హెూలీ పండుగకు వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. రాక్షసులకు రాజైన హిరణ్యకశవుడు సుదీర్ఘ కాలం తపస్సు చేసి పగలు, రాత్రి, ఇంటా, బయట, భూమిపై, ఆకాశంలో, మనుషులు, జంతువులు, అస్త్రాలు, శస్త్రాలతో చావులేని వరాన్ని బ్రహ్మదేవుడిచే పొందుతాడు. ఆ అహంకారంతో స్వర్గం, భూమిపై దాడిచేసి ప్రజలంతా దేవుళ్లను ఆరాధించడం మానేసి తననే పూజించాలని అజ్ఞాపిస్తాడు. తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణుమూర్తి భక్తుడు కావడంతో అతన్ని కూడా చంపించేందుకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమవుతాడు. ఆ క్రమంలో హిరణ్యకశపుడి సోదరి హెూలిక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లాదున్ని అజ్ఞాపిస్తాడు. మంటల నుంచి రక్షించే శాలువా ఆమె ధరించి ఉండడం వల్ల ఎలాంటి హానీ ఆమెకు మాత్రం జరగదని హిరణ్యకశపుడి నమ్మకం. తండ్రిమాట ప్రకారం హెూళిక ఒడిలో కూర్చుని చితిలోకి వెళ్లడానికి అంగీకరించిన ప్రహ్లాదుడు తనను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుంటాడు. ఆమె చితిలో కూర్చోగానే హెూళిక శాలువా ఎగిరిపోయి ప్రహ్లాదున్ని కప్పుతుంది. హెూళిక అందరి ముందే మంటల్లో కాలిపోతుంది. రాక్షసి అయిన హెూళిక దహనం సందర్భంగా ఈ 'హెూలీ' పండుగ జరుపుకుంటున్నట్లు విశ్వసిస్తారు.

**కృత్రిమ రంగులతో ప్రమాదం**

హెూలీకి వినియోగించే రంగుల్లో వివిధ రసాయనాలు ఉండి చర్మవ్యాధులు, రోగాలను కలిగిస్తాయి. సహజ సిద్ధంగా లభించే వనరులతో హెూలీ పండుగను జరుపుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రసాయనాలకు సంబందించి పారిశ్రామికంగా తయారైన కృత్రిమ రంగులవల్ల కలిగే దుష్ప్రభావాలు తెలుసుకుని ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే పదార్థాల నుంచి సురక్షితమైన రంగులను ఏ విధంగా చేయవచ్చో తెలుసుకుని ఆ రంగులనే ఉపయోగించుకుంటే ఇటు ఆరోగ్యానికి, ఆటు పర్యావరణానికి మేలు జరుగుతుంది.

**సహజరంగు తయారీ విధానం**

మోదుగు పువ్వులు ప్రస్తుత వేసవి కాలంలో చాలా ప్రాంతాల్లో లభ్యమవుతుంది. దీనిని వేడినీళ్లలో ఉడికిస్తే ఎరుపురంగు వస్తుంది. దీనిని హెూలీ రంగుగా ఉపయో గించవచ్చు. దీంతో ఏ విధమైన ఇబ్బందీ ఉండదు. వావి లాకు, జామాయిల్ ఆకులను ఉడికిస్తే ఎరుపు, పసుపు రంగులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి కూడా మంచివి. బీట్ రూట్ ముక్కలుగా తరిగి నీళ్లలో వేస్తే ఎరుపు రంగు నీరు లభ్యమవుతుంది. గులాబీ రేకులు నానబెట్టి కూడా రంగులు పొందవచ్చు

### రసాయన రంగులతో జాగ్రత్త....

**డాక్టర్ భరత్ రెడ్డి.అపెక్స్ హాస్పిటల్**



సహజ సిద్ధమైన రంగులకు బదులుగా రసాయనాల రంగుల తో పండుగ జరుపుకోవడంతో ఇబ్బం దులు ఎదురవు తాయి. రసాయన రంగుల వాడకంతో చర్మం ఎర్రబడడం, దద్దుర్లు రావడం, తిమ్మిర్లతో పాటు కండ్లలో పడితే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే జాగ్రత్తలు పాటించి హెూలీ పండుగను సహజ రంగులతో జరుపుకోవాలి.



# వైభవంగా నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ యోగ నరసింహస్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం కార్యక్రమాన్ని దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో దేవస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో స్వామి వారి షేవలో మంగళ వాయిద్యముల, వేదమంత్రాల నడుమ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండగా దేవాలయ సమీపమున గల కోనేరుకు తీసుకువెళ్లారు. బ్రహ్మపుష్కరిణిలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో స్వామి వారిని ఆశీనులను చేసి కోనేరు చుట్టూ ఐదు ప్రదక్షిణలు గావించిన అనంతరం భోగమండపంలో ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన ఊయలలో స్వామివారిని ఆశీనులను చేసి డోలోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారిపై బుక్కా గులాలు, కుంకుమ చల్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేస్తున్న గోవింద నామస్మరణతో బ్రహ్మ పుష్కరిణి ప్రాంతం పులకించిపోయింది. భక్తులు క్యూలైన్ల ద్వారా భోగమండపం లో ఆశీనులైన స్వామి వారినీ దర్శించుకున్నారు. ధర్మపురి క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కమిటీ సభ్యులు జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, స్తంభంకాడి గణేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, కమిటీ సభ్యులు, అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాజుల నందన్ కుటుంబానికి సర్టిఫికెట్ అందజేత

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ - రమాదేవి కుటుంబానికి ఆదివారం ప్రభుత్వం రంగ సంస్థ నుంచి సర్టిఫికెట్ డాక్టర్ జి. స్వర్ణలత ఇంచార్జ్ జీవన్ దాన్ ప్రోగ్రామ్ వారు అందచేయటం జరిగింది. గాజుల శ్రీనివాస్ తనయుడు గాజుల నందన్ ఈనెల 12-03-2024 యశోద సికింద్రాబాద్ ఆసుపత్రిలో మృత్యుతో పోరాడి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గాజుల నందన్ అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ యాజమాన్యం సహకారంతో గాజుల నందన్ అవయువాలను జీవన్ దాన్ సంస్థకు అందజేశారు. ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ఈ అవయవాల బహుకరణకై ప్రభుత్వం గాజుల శ్రీనివాస్ రమాదేవి, చెల్లెలు నయన తో పాటు వారు కుటుంబ సభ్యులను ప్రశంసిస్తూ ధృవీకరణ పత్రం ప్రభుత్వం ద్వారా అందజేశారు. ఈ ధ్రువీకరణ పత్రాన్ని జీవన్ దాన్ పిఆర్ఓ మహిపాల్, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి అవయవాల మార్పిడి సమన్వయకర్త ప్రశాంత్ లు గాజుల శ్రీనివాస్, రమాదేవి, నయన లను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.



# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆవేశం చూపించిన పొన్నం

**- కెసిఆర్ నాడు పాస్పోర్టు బ్రోకర్, కౌశిక్ రెడ్డి నేడు రాజకీయ బ్రోకర్ - బీసీ నాయకుని పై కేసీఆర్ వదిలిన కుక్క కౌశిక్ రెడ్డి**

**- పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సాధనలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేశం చూపించారని,కెసిఆర్ నాడు పాస్పోర్టు బ్రోకర్, కౌశిక్ రెడ్డి నేడు రాజకీయ బ్రోకర్...బీసీ నాయకుని పై కేసీఆర్ వదిలిన కుక్క కౌశిక్ రెడ్డి అని పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్ అని పదవుల కోసం అధికార వ్యామోహంతో ఇప్పటికీ మూడు




పార్టీలు మార్చిన కౌశిక్ రెడ్డి కేసీఆర్ విసిరిన కుక్క బిస్కెట్ తో సమానమని ఆ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకుని పై తెలంగాణ ఉద్యమ ద్రోహి అయినటువంటి కౌశిక్ రెడ్డిని కెసిఆర్ ఈటల రాజేందర్ పై ఉసిగొలిపిన కుక్కగా అభివర్ణిం చారు. పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి ఆవేశం స్టార్ అని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన వైద్యుల అంజన్ కుమార్ మా పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంటు సాక్షిగా తన ఆవేశాన్ని చూపించడం ఆవేశంతో అభివృద్ధి వైపు ఆవేశంతో తిరుపతి రైలు, ఆవేశంతో మాత శిశు హాస్పిటల్, ఆవేశంతో ఎఫ్ఎం రేడియో, ఆవేశంతో కేంద్రీయ విద్యాలయం jnmu బస్సులు ఇలా అభివృద్ధి జరిగిందని, ఒకానొక సందర్భంలో పొన్నం ప్రభాకర్ లాంటి నాయకులు పార్లమెంటులో ఉండడం గొప్ప విషయమని యువకుడైన పొన్నం ప్రభాకర్ పార్లమెంటు సాక్షిగా చేస్తున్న పోరాటాన్ని కెసిఆర్ అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు.35 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని మా నాయకుడు పొన్నం ప్రభాకర్ గురించి మరొకసారి పిచ్చికూతలు కూస్తే నాలుక చీరేస్తామని వైద్యులు అంజన్ కుమార్ పాడి కౌశిక్ రెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు పాండురాల లింగమూర్తి, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ను విమర్శించే హక్కు కౌశిక్ రెడ్డి కి లేదు

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక ను పోషించి, పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు తేవడానికి అప్పటి కేంద్ర యూపీఏ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందని వీణవంక మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ తన ఉనికి చాటుకోవడానికి కరీంనగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలు బేషరతుగా ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంచిందో మీకు తెలియదా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి క్రింద ఒక లక్ష రూపాయలు నగదు, ఒక తులం బంగారం ఇస్తామని చెప్పి బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యే గత ప్రభుత్వం ఇచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులకు తులం బంగారం ఇవ్వమనడం తన అవివేకం అని, ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి ప్రజలకు మంచి చేయడంలో ముందుండాలి కానీ అధికారులను బెదిరించడం,తన ఇష్టా రీతిలో వ్యవహరించడం మంచిది కాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదూనూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, శీలం నర్సింహా రెడ్డి, ఎండీ. సలీం, అడిగొప్పుల సంపత్, మండల రాజయ్య, చింతల హరీష్ రెడ్డి, మసాడి చొక్కారావు, నీల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్- CBSE లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE)లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.మొదటగా సెయింట్ జార్జ్ మరియు పారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్స్ భార్గవ్, నిరంజన్, అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ముఖ్య అతిథులు ప్రముఖ వ్యాఖ్యాత మాడిశెట్టి గోపాల్ , ప్రముఖ చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ రేకుర్తి, విద్యానగర్ సంస్థల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శన ద్వారా మొదలుపెట్టి పలు రకాల నృత్యాలతో అలరించారు. పిల్లలు మొబైల్ అడిక్షన్ అవ్వకూడదని నృత్యం చేయడం, తల్లిదండ్రులు నృత్యాలలో పాల్గొనడం ప్రత్యేకమైనవి. తదుపరి చైర్మన్, నినోస్ బ్లాక్ ఇన్చార్జిలు సంగీత, సంధ్య , క్లాస్ టీచర్స్ తోపాటు సీనియర్ కేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫాతిమా రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక మొక్క లాంటివారు మనం ఏ విధంగా మార్చితే ఆ విధంగా చెట్టై ఎదుగుతారని, విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండేలా అన్ని సదుపాయాలు మా పాఠశాలలో ఉంటాయి అని వ్యాఖ్యానించారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలోని శ్రీ భూ నీళ సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామివారి 120వ అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి కళ్యాణ మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం శకటోత్సవం (బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా సుదర్శన చండి హోమాలు



**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 25వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నాలుగు రోజులపాటు ఆలయంలో ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా మూడవ రోజున ఆలయంలో వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో గోపూజ ప్రతిష్ఠ మూల మంత్ర హోమములు తోపాటు మహా సుదర్శన హోమం నిర్వహించారు అనంతరం 360 కళాశాలతో మహాస్నపనము కలశ పూజ జరిపారు ముగ్గురమ్మల మూలపుటమ్మ నవ చండీ హోమాన్ని సాంప్రదాయబద్ధంగా వేద పండితుల మంత్రోచ్చారణల నిర్వహించారు హోమాలలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు దంపతులు వైస్ చైర్మన్ స్వప్న కోటి దంపతులతో పాటు వందమంది జంటలు పాల్గొన్నారు అయ్యప్ప సేవా సమితి చైర్మన్ సిరిమల్లె జయేందర్ మామిడాల మనోహర్ రాజేంద్రప్రసాద్ అనుమాస రాజేందర్ ప్రతాపరెడ్డి వెంకటరెడ్డి సురేందర్ రెడ్డి జగదీశ్వర్ శ్రీధర్ మురళి తదితర సభ్యులు పూజల్లో పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లోని కేశవపట్నం గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఎరుకల తిరుపతి (40)ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. కుటుంబం. పేదరికం కావడంతో ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా 25 కిలోల బియ్యం ఆకుల రాజ్ కుమార్ రూ.500 ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటాడని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజ్ కుమార్, గుండారపు అనిల్ కుమార్, తాండ్ర సంతోష్ కుమార్, తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటుకు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించాలని ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసినట్లు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట హక్కుల సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ గా బైరి వెంకటేశం ను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఔషధం రవీందర్, ఉపాధ్యక్షులు తల్వార్ పరమేశ్వర్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య లు ఉన్నారు.

## ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని 34, 35, 36 బూతులలో కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఆదివారం బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి దేశంలోని అనేక మంది ప్రజలకు ప్రయోజనం కల్పిస్తుందని అన్నారు. లాభార్థి సంపర్క్ అభయాన్ కార్యక్ర మంలో భాగంగా హుజురాబాద్ పట్టణంలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలి

**సూర్య జగిత్యాల టౌన్**



కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాల్సిందేనని రాహుల్ గాంధీ సూచనలను ఆచరించాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయింపులో కార్పొరేషన్ చైర్మన్ లలో, ఉన్నత పదవులలో బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని , సామాజిక న్యాయం పాటించాలని గంగం జలజ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా భారత్ జూడో యాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం రాజకీయ పదవులు దక్కాల్సిన సామాజిక న్యాయం జరగాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రోజు మాట్లాడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. సామాజిక న్యాయం రాజకీయ సమానత్వం పాటిస్తామని అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎన్నికల్లో బీసీలకు సగం పార్లమెంటు స్థానాలు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీకి ఆమె సూచించారు. టిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని తుంగలోకి తొక్కినందుకే బీసీలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ కూడా టిఆర్ఎస్ పార్టీ లాగే సామాజిక న్యాయం పాటించకపోతే టిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని ఆమె హెచ్చరించారు. వారసత్వ కుటుంబ అగ్రకులాల రాజకీయాలు మానుకోవాలని జండా మోసి జిందాబాద్ కొట్టిన నిజమైన కార్యకర్తలకు బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు మూడు శాతం లేనివాళ్లు ఓట్లు వేస్తేనే అధికారంలోకి రాలేదని సబ్బండ కులాలు ఓట్లు వేసి గెలిపిస్తేనే అధికారంలోకి వచ్చినటువంటి విషయాన్నీ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలలో బీసీలకు 8 పార్లమెంటు స్థానాలు కేటాయించాలని అలాగే బీసీల జనాభా అధికంగా ఉన్న నియోజకవర్గాలలో సీట్లు కేటాయించాలని కోరారు. బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తే ఊరుకోమని వారు హెచ్చరించారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 25 మార్చి 2024




# న్యాయ శాస్త్రంలో అనన్యకు 8 బంగారు పతకాలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ చెందిన కూర్మచలం అనన్య న్యాయ శాస్త్రంలో 8 బంగారు పతాకాలను సాధించింది. ఈ మేరకు అదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి ప్రియదర్శిని చేతుల మీదుగా న్యాయశాస్త్ర డిగ్రీ పట్టాతో పాటు 8 బంగారు పతకాలను అనన్య అందుకుంది. ఉస్మానియా యూనవర్సిటి పరిధిలోని ఆంధ్ర మహిళా సభ లా కళాశాలలో 2020-2023 వరకు బ్యాచిలర్ ఆఫ్ లా కోర్సు పూర్తి చేసింది. ఈ మేరకు న్యాయ శాస్త్రంలోని లేబర్ లా, కానిస్టిట్యూషనల్ లా, అడ్మినిస్ట్రేటివ్ లా, ఫ్యామిలా, లా ఆఫ్



జూరిస్ప్రిడెన్స్ విభాగాలతో పాటు ఎల్ఎల్బీ ఫస్ట్ ఇయర్, ఎల్ఎల్బి సెకండ్ ఇయర్, 2020-2023 బ్యాచ్ లో అత్యుత్తమ విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కళాశాల యజమాన్యం 8 బంగారు పతకాలతో సత్కరించింది. అనన్య తండ్రి కూర్మచలం వేణుమాధవ్ జగిత్యాల జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది కాగా, తల్లి పుష్పలత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. అనన్య భర్త గొనెపట్ల అజయ్ రెడ్డి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ, న్యాయశాస్త్రంలో అత్యుత్తమ స్థాయికి ఎదిగేందుకు, సామాన్యుడికి సత్వర న్యాయం కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. అనన్యకు బంగారు పతకాలు రావడం పట్ల లక్ష్మీపూర్ వాసులతో పాటు జగిత్యాల కోర్టు న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేసారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య ధర్మపురి:**



శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలం పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ డైరీ వారి అధ్వర్యంలో దేవస్థానం ఆవరణలో 3000 మంది భక్తులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

**చలివేంద్రం ప్రారంభం**

శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ చొరవతో డోలోత్సవం నుండి రథోత్సవం వరకు ఆర్యవైశ్య సత్రం అద్యర్యం లో చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయం ఈఓ సంకటాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండలకేంద్రంలోనీ గోవిందారం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఆదివారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ తో పాటు జగిత్యాల జిల్లా జెడ్ పి వైస్ చైర్మన్ ఒద్ది నేని హరి చరణ్ రావు పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, మాజీ సర్పంచ్ లు తోకల నర్సయ్య, లచ్చునాయక్ లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ నల్ల శేఖర్, నాయకులు ప్యాట నారాయణ, పుల్లురి దేవయ్య, లింగయ్య, పరందాం, వెంకటేష్, గ్రామ వీ డీ సీ సభ్యులు నరేష్, రాజేష్, సురేష్, అశోక్ రావు, రాజు, రమేష్, లక్ష్మణ్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన బి అర్ ఎస్ నాయకులు సల్లురి బుచ్చి లింగన్న ఇటీవల గుండె పోటు తో మరణించగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, నాయకులు గాదె శ్రీనివాస్, గంగన్న, శ్రీపాల్, మోహన్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో 27 వ వార్డు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాని, 30 మంది యువకులు ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిరాజోద్దీన్ మన్సూర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు నేహల్, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్నా, జుల్ఫే తదితర నాయకులు ఉన్నారు.

## ప్రశాంతంగా దర్శనం చేసుకోండి సురక్షితంగా ఇంటికి వెళ్ళండి

**- సీఐ రామ్ నరసింహారెడ్డి**

**- బ్రహ్మోత్సవాల్లో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత.**

**సూర్య ధర్మపురి**



ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకుని సురక్షిత సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా దొంకేశ్వర్ గ్రామానికి చెందిన వేల్పురి శ్రేయాన్స్ (2) అనే బాలుడు తప్పిపోగా పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీస్ శాఖ తరపున వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతరకు వచ్చే తల్లిదండ్రులు వారి వారి పిల్లలని ఖచ్చితంగా ఎవరో ఒకరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు చాలామంది పిల్లలతో రావడం వల్ల పిల్లలను ప్రతి ఒక్కరు కచ్చితంగా బాధ్యత లేకుండా ఎవరో ఒకరు చూసుకుంటారని నిర్లక్ష్య ధోరణి వలన పిల్లలు జాతరలో తప్పిపోవడం జరుగుతుందన్నారు. అలా కాకుండా కచ్చితంగా పిల్లలపైన దృష్టి పెట్టి వారి పిల్లలు ఈ జాతరలో తప్పిపోకుండా చేసుకోవాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి లో ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 17 మందికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. డా. విజయ్, నాయకులు ఆనంద్ రావు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య కథలాపూర్**



మండలంలోని తక్కళ్లపల్లిలో గత ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీ ఆండాళ్ సమేత లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సావాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఎమ్మెల్యే కు మంగళ వాయిద్యాలు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువా తో ఘనంగా సన్మానించారు. తదుపరి వేద పండితులు బ్రహ్మశ్రీ పతికి రాజశేఖర చార్య, శ్రీమాన్ చిలుక మర్రి ఆనంద చార్యులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. అంతకు ముందు జాతర మహోత్సవం కు వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమంను ఆలయ అధ్యక్షుడు జిల్లా సత్యనారాయణ, మాజీ సర్పంచు మొలిగే లక్ష్మి - శ్రీనివాస్, క్యాతం చిన రెడ్డి, తోట గంగారెడ్డి, ఎస్కి రాజేందర్, పంజాల వెంకట రాములు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాయితీ నాగరాజు, ఎండి అజీమ్, ఏనుగు రమేష్ రెడ్డి, దమ్మ తిరుపతి రెడ్డి, బల్గం మనోహర్, పోచంపల్లి ప్రేమ్, బద్దిన పల్లి మోహన్, గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజారెడ్డి, ఆనంత రెడ్డి తదితులున్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామం, జగిత్యాల పట్టణములో మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఉన్నందున విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మోతే రోడ్డులో పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఆదివారం జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**



ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి జాతీయ స్థాయి సామాజిక ఉద్యమనేత జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చరల్ ఆడిటోరియంలో యూనివర్సిటీ కో-ఆర్డినేటర్, స్ఫూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, తెలంగాణ పంచాయతీరాజ్ మాజీ డైరెక్టర్ డా కే యాదయ్య గౌడ్, డా ప్రతీమరాజ్ చేతుల మీదుగా పేట భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని గత ముప్పై రెండు సంవత్సరాలగా చేస్తున్న అనేక సామాజిక ఉద్యమాలకు గుర్తింపుగా ఈ అవార్డును నా గుండె అరల్లో భద్రపర్చుకుంటానన్నారు. అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటు ప్రజాదండోర పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్గా క్రియాశీలకంగా వ్యవరించనని స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోసించిన తీరు తనను ప్రజల్లో చిరస్థాయిగా నిలుపుతుందని పేట భాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఈ డాక్టరేట్ అవార్డు రావడం జీవితంలో గొప్ప అనుభూతిని, ఆనందాన్ని నింపిందని సహకరించిన మిత్రులందరికీ పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.



# సూర్య

www.suryaa.com

## పెద్దపల్లి

సోమవారం 25 మార్చి 2024




# ఉన్నట్టుండి ఓల్డ్ అశోక్ సినిమా టాకీస్ శుభ్రం

**- ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి**

**- నగర అభివృద్ధిలో భాగమేన!?**

**సూర్య-గోదావరిఖని:** పట్టణ ప్రజలకు 28 ఏళ్ల క్రితం వరకు వినోదాన్ని అందించిన ఓల్డ్ అశోక్ సినిమా టాకీస్ ఏరియాలో పేరుకుపోయిన చెత్తను రామగుండం నగరపాలక సంస్థ అధికారులు ఉన్నట్టుండి శనివారం రాత్రి 11 గంటల సమయంలో తొలగించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే 1965 లో ఇక్కడి సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల కు వినోదాన్ని అందించేందుకు సయాల రాజయ్య అనే వ్యక్తికి సింగరేణి సంస్థ సినిమా టాకీస్ నిర్మించుకునేందుకు కొంత స్థలాన్ని లీజుకు ఇచ్చింది. ఆ తర్వాత కొంతమంది పార్ట్నర్ లతో కలిసి రాజయ్య మరొక సినిమా టాకీస్ కోసం స్థలాన్ని కూడా లీజుకు తీసుకొని రెండు సినిమా టాకీస్ లను కట్టి నడిపించాడు. ఆ తర్వాత సినిమా టాకీస్ ల నిర్వహణలో నష్టాలు రావడంతో ఓల్డ్ అశోక సినిమా టాకీస్ ను ఇతరులకు అమ్మడం జరిగింది. ఈ విషయాలను పక్కన పెడితే 1996 వరకు ఓల్డ్ అశోక సినిమా టాకీస్ సజవుగా నడిచినప్పటికీ, ఆ తర్వాత నష్టాలు రావడం, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకపోవడంతో సినిమా టాకీస్ మూతపడింది. ఆ తర్వాత థియేటర్ చుట్టూత షెడ్ల నిర్మాణం జరగగా, అందులో వ్యాపారాలు సజావుగా జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సినిమా టాకీస్ ఉన్న స్థలాన్ని శుభ్రం చేయడంతో అసలు అక్కడే ఏం జరిగిందో ఎవరికి తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. వాస్తవంగా ఆ భూమి సింగరేణి సంస్థకు చెందినది కావడం, ప్రస్తుతం కబ్జాలో ఉన్న వారికి, సింగరేణి యాజమాన్యానికి మధ్య గొడవ కోర్టులో ఉన్న సమయంలో ఆ స్థలాన్ని చదును చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్న సమయంలో, అందులో భాగంగానే సినిమా టాకీస్ ప్రాంతాన్ని శుభ్రం చేశారనే ప్రచారం పట్టణంలో జోరుగా సాగుతోంది. మొత్తానికి గోదావరిఖని పట్టణం పేరుకు మాత్రమే పట్టణంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే భవిష్యత్తులో మోడల్ పట్టణంగా సుందరంగా మోడల్ పట్టణంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.







హోలీ వేడుకల సంబరాలను నల్ల బంగారు గనుల పైన కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. హోలీ పండుగ సందర్భంగా బొగ్గు గనులపై సందడి వాతావరణం కనిపించింది.

**సూర్య పెద్దపల్లి**

## బీసీఐ కాల్వ శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో రైతులకు పిపిఈ కిట్ల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులు క్రిమిసంహారక రసాయనాలు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ బిసిఐ పియు మేనేజర్ పల్లె సాయి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ బీసీఐ కార్యాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు క్రిమిసంహారక రసాయనాలు పిచికారి చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పిచికారి చేస్తున్నారని,అలా పిచికారి చేయడం వల్ల రసాయనాలు వారి శరీర భాగాల మీద పడి అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున తప్పనిసరిగా రైతులందరూ పిపి ఈ ధరించి రసాయనిక మందులు పిచికారి చేసి రైతులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ బీసీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన కార్యక్రమంలో రైతులకు పిపిఈ కిట్లు పంపిణీ చేస్తూ అన్నారు.అనంతరం నిషేధిత పురుగుమందులు మీద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీఐ జమ్మికుంట పి యు మేనేజర్ మహేందర్,కాల్వ శ్రీరాంపూర్ బీసీఐ క్షేత్ర పరిశీలకులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి..!

**- నేత్రదాత భూమయ్య సంస్మరణ సభలో వక్తల పిలుపు**

**- నేత్రదాత కుటుంబానికి సదాశయ అభినందన పత్రం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అపోహలు వీడి, మరణానంతరం నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య అనే నిరుపేద కూలి ఈ నెల 14న అనారోగ్యంతో మృతి చెందాడు. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు భూమయ్య నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కల్వచర్ల లో నేత్రదాత భూమయ్య సంస్మరణ సభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన భార్య లక్ష్మీ, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య, మనుమళ్లు, మనమరాళ్లు సుమంత్, కార్తీక్, మన్విత, శ్రీమాన్ష్ ను అభినందిస్తూ, వారికి సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు.

## రంగుల హోలీని పర్యావరణహితంగా జరుపుకోండి

**-సింగరేణీయులకు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హోలీ శుభాకాంక్షలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రంగుల పండుగ హోలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు మరియు పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## ఎంపీఓ అవినీతి అక్రమాలపై ఫిర్యాదు

**- బొల్లంపల్లి సంతోష్ గౌడ్**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఎంపిఓ వేణుమాధవ్ పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు పొడుస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు, మండలంలోని పలువురు పౌరులు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాలు, సెక్రెటర్ల మీద కానీ ప్రభుత్వ స్థలాల అక్రమణ మీద పిర్యాదులు చేసిన పిర్యాదు దార్లకు తెల్వకుండా ఇంక్వయిరీ చేస్తూ అక్రమార్కుల వద్ద డబ్బులు దండుకొంటూ వారికి అండగా నిల్చి లక్షాలాది రూపాయలు దోచుకొన్న అవినీతిపరుడు. ఎంపిఓ వేణుమాధవ్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ఒకే విధంగా పంచాయతీ రాజ్ చట్టాన్ని వర్తింపచేయకుండా గ్రామానికో విధంగా నిబంధన పెట్టుకొని తనకు నచ్చిన సర్పంచ్లకు నిధులు, విధులు దుర్వినియోగం చేశాడు. మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో అనేక అవినీతి అక్రమాలు నిధుల గోల్ మాల్ జరగగా ఆ అక్రమార్కులకు వంతపాడుతూ తూ తూ మంత్రంగా విచారణ జరిపి అక్రమార్కుల అక్రమాలను ప్రోత్సహిస్తున్న ఎంపీఓ వేణుమాధవ్ పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వేణుమాధవ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాము. మండలంలో పారిశుద్యాన్ని ప్రజా సమస్యలను గాలికొదిలేసి నాయకులతో విందు వినోద్దాల్లో మునిగితేలుతూ అక్రమార్కుల మీద పిర్యాదు అందితె వారి వద్ద డబ్బులు గుంజుతూ మరో పక్క ఇక్వయిరీ పేరుతో నాటుకోడి వంటకాలతో విందు భోజనాలు అనుభవిస్తున్న ఎంపిఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఇతనిపైన శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు చేపట్టాలని బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశాడు. అంతే కాకుండ ముత్తారం ఎంపిఓ వేణుమాధవ్ పైన పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, లోకాయుక్త ఏసీబీ డిజికి పిర్యాదు చేయనున్నట్లు సంతోష్ గౌడ్ తెల్పిన్నారు.

## అక్రమ మట్టి రవాణా అరికట్టండి

**సూర్య పెద్దపల్లి**



ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు పట్టించుకో వడంలేదు. అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. యదేచ్చగా అధికారుల కళ్ళు గప్పి అక్రమంగా మట్టిని దోచుకెళ్తున్నరాని దానిని అరికట్టాల్సిన బాధ్యత సంభందిత అధికారులదేనని పెద్దపల్లి పట్టణం శాంతినగర్ కు చెందిన సానికొమ్ము రాంరెడ్డి కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిబంధ నలకు విరుద్ధంగా మట్టిని తరిస్తున్నారని, అధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోయారు. పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు తదితర మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి దందాను అరికట్టాలని కోరారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ

**సూర్య పెద్దపల్లి**



ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయం తి నిర్వహణకు జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్మన్గా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎన్నుకున్నామని ఉత్సవ కమిటీ కన్వీనర్ మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం, దళిత సంఘ నాయకులు మాటూరి దుర్గయ్య తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావును ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొంకూరి కైలాసం, ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్, కోదాటి రాజ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్స్ నందు చోరీలకు పాల్పడిన దొంగలు అరెస్ట్

**- ఎల్ఎండి కాలనీ ఎస్సై చేరాలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఫంక్షన్ హాల్స్ నందు చోరీలకు పాల్పడిన దొంగలు అరెస్ట్ చేసినట్లు ఎల్ఎండి కాలనీ ఎస్సై చేరాలు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ ఖాన్ పురాకు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనిష్ సెంటర్ నందు జిమ్ ట్రేట్కనర్గా పనిచేయగా, అట్టి సెంటర్ కు ఈత నేర్చుకోవ డానికి వెళ్లిన 12 సంవత్సరాల చిన్న బాలుడితో పరిచయం ఏర్పడగా, ఇద్దరూ తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సులువుగా సంపాదిం చాలని ఉద్దేశంతో ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయుటకు నిర్ణయించుకొని, ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాల్స్ యొక్క సమాచా రాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైసన్ బిన్ హది తో తెలుసుకొని, అట్టి ఫంక్షన్ హాల్స్ కు రహీం, చిన్న బాలుడిని తన బైక్ పై తీసుకొని వెళ్లి, అట్టి హాల్స్ ముందు రహీం బైక్ పై బయటే ఉండగా, చిన్న బాలుడు ఫంక్షన్ హాల్స్ లోపలికి వెళ్లి, ఆజాగ్రత్తగా పెట్టిన వారి హ్యాండ్ బ్యాగ్స్ నుండి బంగారాభరణాలు, నగదు దోచుకుని బయటకు వచ్చి రహీంతో కలిసి బైక్ పై పారిపోయేవారు.





అలా కరీంనగర్, బొమ్మకల్ , అలుగునూర్, హుజురాబాద్ లలోని పలు ఫంక్షన్స్ హాల్స్ నందు దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, లాప్ టాప్, డబ్బులు చోరీ చేసినారు. అలా చోరీ చేసిన బంగారు అభరణాలలో కొన్నిటిని అమ్మడానికి గాను నిన్నటి రోజున వరంగల్ కు చిన్న బాలుడు, మై సన్ బిన్ హాది లు కలిసి బైక్ పై వెళ్తుండగా, ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని అరెస్టు చేసి వారి నుండి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు,రెండు సెల్ ఫోన్లు,ఒక లాప్ టాప్, మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని నిందితులు ఇద్దరినీ జైలుకు పంపినారు.ఆ తరువాత ముఖ్య నేరస్తుడైన మహమ్మద్ రహీమ్ ను పట్టుకోవడానికి గాను, కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి టాస్క్ పోర్స్ సిఐ రవీందర్, ఎస్సైఐ సృజన్ రెడ్డి, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తి, ఎల్ఎండి కాలనీ ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేయగా, ముఖ్య నిందితుడైన మహమ్మద్ రహీం దొంగిలించిన బంగారు సొత్తుతో ఎక్కడికైనా పారిపోదామని కరీంనగర్ బస్టాండ్ కు వస్తుండగా జిల్లా పరిషత్ కరీంనగర్ ఆఫీస్ ముందు పోలీసులు పట్టుకొని అతడి దగ్గర నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలను,రెండు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించారు. ముగ్గురు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్ఎండి కాలనీ ఎస్సై బి. చేరాలు, కొత్తపెల్లి ఎస్సై సాంబమూర్తిని, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్కోర్స్ సిబ్బందిని కరీంనగర్ సిపి ప్రత్యేకంగా అభినందించినారు.

## ఘనంగా గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామం వెన్నము ద్దల గండి లో గల శ్రీ గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు ప్రారంభమ య్యాయి.ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఒగ్గు పూజారులు మల్లికార్జున స్వామి లగ్నం పట్నం వేశారు.ఈ సందర్భంగా శివసత్తులు పట్నాలపై భక్తి,పార వశ్యంతో శివా నెత్తారు.ఈ సందర్భంగా పరిసర గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి, స్వామివారికి ముక్కులు చెల్లించుకుని,బోనాలు నైవేద్యంగా సమర్పించారు.మంగళవారం రోజున అగ్నిగుండాలు నాగవెల్లి పట్నం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్కాపూర్,రంగసాగర్,కండ్లపల్లి మంగెల యాదవ సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో 1994-95 సంవత్సరంలో విద్యనుభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు జరుపుకున్నారు. ఉపాధ్యాయుడు శ్యాంసుందర్, ఐలయ్య, కాళిదాస్, మాట్లాడుతూ గత పూర్వ విద్యా కాలంలో విద్యను నేర్చుకున్న విద్యార్థులు ముందుకు రాణించాలని ఆయన అన్నారు. సమాజం పట్ల బాధ్యత గా గుర్తురిగి నడవాలన్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తమ ఏకమై గతంలో చదివిన చదువులను తీపి జ్ఞాపకాలను గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ నెమరు వేసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులకు విద్యార్థులు శాలువలతో సత్కరించి పూల పుష్పములు అందజేశారు.ఈ సమ్మేళనంలో కోటేశ్వర్, శ్రీధర్ రెడ్డి, తిరుమల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలతో కలిసి జాజిరి ఆడిన గుండేటి.

**సూర్య ఓదెల**



ఓదెల మండలం హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ చిన్న పిల్లలు, పెద్దలతో కలిసి జాజిరి ఆట ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెద్దగా ఈ ఆటలను పట్టించుకోవడంలేదని మనం ముందు తరాల వాళ్ళకి మన సంస్కృతి, సాంప్రదాయాలు ఆటపాటలు వారికి అందించి భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరు కాపాడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిన్న పెద్దలతో కలిసి ఆయన జాజిరి ఆడాడు. నిండు పున్నమి వేల తొమ్మిది రోజులు జాజిరి ఆడి కాముడు కాల్చి ఆనందాల రంగుల హోలీ జరుపుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి కృష్ణ స్వామి, ఈద మల్లయ్య ,అమ్ముల మల్లయ్య, రాజు, వీరస్వామి ,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇరుమల్ల మహేష్**

**సూర్య కోనరావుపేట**



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాల పాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్తనపేట గ్రామానికి చెందిన కాసారపు స్నేహిత్ బీటెక్ చదువుతున్నాడు. ఇంటర్ చదువుతున్న ఇరుమల్ల మహేష్ ఇద్దరు యువకులు రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనం పై ధర్మారం గ్రామం నుండి మర్తనపేటకు వెళుతున్నారు. ఈ క్రమంలో ధర్మారం గ్రామ శివారులో దర్గా వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు గమనించి సిరిసిల్ల హాస్పిటల్కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు అక్కడి నుండి కరీంనగర్ తరలించారు.

## రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని రవి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా కూరగాయల రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటి నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.తన నియమకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎలుగందుల సత్యనారాయణ, గంప ఆనందం,చింత అశోక్, నాగమల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్ కాలనీ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని రామాజిపెట్ రోడ్డు పక్కన ఉన్న కాలనీ గృహ యజమానులు సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో కాలనీ పేరు ని భవాని నగర్ గా నిర్ణయించారు. కాగా ఇట్టి కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికల్లో భవాని నగర్ కాలనీ అధ్యక్షులుగా చౌడరపు లక్ష్మి నారాయణ,ఉప అధ్యక్షులు గా ఏనుగందుల లింగం గౌడ్,కార్యదర్శి గా పారిపెల్లి బాలకృష్ణ,కోశాధికారిగా సింగని రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు గా గంప ఆనందం, బుచ్చన్న,రఫీ,శోభ రాణి,నవీన్,రాజారెడ్డి, నారాయణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.

## సిఎస్ఐ వేస్లి చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ప్రసిద్ధ సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు తరలిరావడంతో క్రైస్తవ దేవాలయం కిటకిటలాడింది. భక్తులు మట్టలతో భక్తి గీతాలు అలపిస్తూ మిషన్ కాంపౌండ్ చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ గురువు జీవరత్నం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకుని వస్తూ పెద్ద ఎత్తున వివిధ రకాల మట్టలు, చెట్ల కోమ్మలతో ఘన స్వాగతం పలుకుతారని, ఈ సందర్భంతోనే మట్టల పండుగగా క్రైస్తవులు ఆచరించడం సంప్రదాయంగా వస్తుందని వెస్లీ చర్చి గురువు జీవరత్నం వివరించారు. అంతేకాకుండా ఈ పండగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారంగా జరుపుకొంటారని, ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా కూడా పరిగణిస్తారని ఆలయ గురువు పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా చర్చి సండే స్కూల్కు చెందిన చిన్నారులు యేసు క్రీస్తుకు స్వాగతం పలుకు వృత్తాంతంతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన విశ్వాసులను విశేషంగా ఆకట్టుకుంది. ఇంకా కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం

**సూర్య, రాయికల్**



మండలంలోని చింతలూరు గ్రామం లో శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం, జాతర జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు,తాజా మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారి కళ్యాణం, అనంతరం జాతర మహోత్సవ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు సమకూర్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు పేర్కొన్నారు. కాగ ఇట్టి జాతర మహోత్సవానికి రాయికల్ మండలం తో పాటు, కడెం మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారని, హాజరయ్యే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ పాలకమండలి సభ్యులు తెలిపారు.

## మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో బ్యాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద ఆదివారం మండల కాంగ్రెస్ శ్రేణులు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టుఆలయంలో ఇటీవల అధికారులు అవినీతిపైమంత్రి ఎమ్మెల్యే చర్య లు తీసుకోవడంతో ఆలయ ఈవో సస్పెండ్ కావడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ మాజీమండల అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి మల్యాల పట్టణం అధ్యక్షులు కటకం వినయ్ కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**- ప్రజలకు సేవలందించేది కాంగ్రెస్ ప్రభుత్వ మే - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

ప్రజలకు సేవలు అందించేది కాంగ్రెస్ ఒక్కటేనని , ప్రజల కష్టాలు కాంగ్రెస్ పాలనలో దూరమవుతాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికల పర్వం కొనసాగుతుంద`న్నారు. గత ప్రభుత్వ నియంత పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నా రన్నారు. 100 రోజుల పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మెరుగు నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ రావు,సీనియర్ నాయకుడు వీరవెని తిరుపతి, తాళ్లపల్లి ముత్తయ్య, 100 మంది యువకులు, నాయకులు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో



మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రషీద్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు తాళ్లపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి, ప్రభాకర్ రెడ్డి,నూగురి గణేష్, అతికం శ్రీనివాస్ గౌడ్,గంగుల ఎల్లయ్య,వంగపెల్లి శోభన్,కమలాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- ఊర చెరువు మరమ్మత్తు కోసం విప్ కు వినతి**
**? ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు,**
**పరిశీలించిన అధికారులు**

మండలంలోని కొలనూరులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటనలో భాగంగా ధర్మారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ఊర చెరువు గత రెండేళ్లుగా లీకేజై నీరంతా వృధాగా పోతుందని వెంటనే మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన ప్రభుత్వం విప్ ఇరిగేషన్ డీఈ తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు ఇరిగేషన్ ఏఈ సాగర్ క్షేత్ర స్థాయిలో లీకవుతున్న చెరువు తూమును పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదించి మరమ్మత్తులు చేపడతామన్నారు.

## బీఎస్పీ పార్టీకి పలువురి రాజీనామా



**సూర్య సిరిసిల్ల టౌన్**

బిఎస్పి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పిట్టల భూమేష్,సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధూకర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతు న్నామని అన్నారు. మాయావతి అంటే ప్రేమ అభిమానం,వారి నాయకత్వంపై అభిమానం ఉందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పార్టీకి రాజీనామా చేస్తున్నానని,రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహుజన వర్గాలైన బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రత్యామ్నాయ పోరాటాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్,జజ్జరి నర్సయ్య ముదిరాజ్, సామల వెంకన్న,మకుటం శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్లారెడ్డిపేట మండల కో-ఆర్డినేటర్ గునిగంటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**





బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన అలువల రాకేష్ ఇటీవల బైక్ ఆక్సిడెంట్ లో మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం . ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్, బాలాగోని గౌతమి శ్రీనివాస్, అక్కనపెల్లి ఉపేందర్, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య, జంగం అంజయ్య,బోయిని ఎల్లేష్, ఎండీ బాబు , నాగుల వంశీ గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి,ఎండీ హుస్సేన్, పిట్టల మోహన్,అనుముల హరికృష్ణ, పెండ్లి నాగరాజు, గుడి శేఖర్ రెడ్డి , ఏనుగుల ప్రశాంత్ ,గంగిపెల్లి లచ్చయ్య, జాగిరి వెంకటేష్, అలువలా ధర్మయ్య, నేరెళ్ల పద్మ,ల్యగల దేవయ్య,గోపాల్,గుంటి జలందర్, శ్రీనివాస్, మహేందర్,పొత్తూరి మహేందర్, అంజయ్య, లాస్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం అనంత పల్లి గ్రామానికి చెందిన అలువాల రాకేష్ అనే యువకుడు ఇటీవల ప్రమాదంలో చనిపోగా వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ,బిఆర్ఎస్ నాయకులు పురుషోత్తం రెడ్డి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు,ద్విచక్ర వాహనం ఢీ

**- వాహనదారుడు కి తీవ్ర గాయాలు**

**సూర్య బోయినపల్లి**



బోయినిపపల్లి మండలం కొదురుపాక లో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రైతు వేదిక ముందర ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ కొని , వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామపంచాయతీ సముదాల భవనము రైతు వేదిక మధ్య గల్లి నుండి ద్వి చక్ర వాహనం రోడ్డు క్రాస్ చేస్తుండగా కరీంనగర్ నుండి సిరిసిల్ల వయా వేములవాడ మీదుగా వెళ్లే సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాము ప్రమాదం చోటు చేసుకోగా దేవరాజుకు కాలు విరగడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డిసిఆర్బి ఎస్ఐ సస్పెండ్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల డిసిఆర్బి ఎస్ఐ వెంకట్ రావును సస్పెండ్ చేసినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వర్తించే సమయంలో మహిళా కానిస్టేబుల్ తో అసభ్యంగా ప్రవర్తించాడని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలో భాగంగా ఎస్సై వెంకట్ రావు ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ -1 ఐజి ఉత్తర్వులు జారీ చేశారని ఎస్పీ వివరించారు.

## విలాసాగర్ - రూపు నారాయణపేట గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డ్యాం ను పునర్ నిర్మించాలి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ - రూపు నారాయణపేట గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డాం గతంలో తెగిపోయిందని, దానిని పునర్ నిర్మాణం చేయాలని విలాసాగర్ గ్రామస్థులు పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రమణారావుని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను విన్నవించారు. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విలాసాగర్ గ్రామస్థులు ఎమ్మెల్యే విజయ రమణారావు కు విలాసాగర్ - రూపు నారాయణపేట గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డ్యాం తెగిపోవడం జరిగిందనీ తెలిపారు. ఆ సంఘటన పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందనీ చెక్ డాం మరమత్తులు చేపిస్తానని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాచపల్లి సమ్మయ్య, రాచపల్లి సాగర్, రాచపల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్ గరిగంటి శ్రీధర్, మోరె శివ, రాచపల్లి కుమార్, సిరిసేటి శ్రీను, నెల్లి శ్రీను, వేల్పుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఉత్సవాల్లో పాల్గొన్న కరీంనగర్ మాజీ ఎంపీ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గంభీర్ పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ, తక్కళ్ళ పల్లి శ్రీ ఆండాళ్ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో ఆదివారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయిని పల్లి వినోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపిపి జవ్వాజి రేవతి - గణేష్, వైస్ ఎంపిపి కిరణ్ రావు,బారసా సీనియర్ నాయకుడు మిరియాల వేంకటేశ్వర రావు, ఎంపిటిసి ఏనుగు ఆదిరెడ్డి,మాజీ సర్పంచులు పోతు సిందుజ - రాజశేఖర్,పొన్నం నరేందర్, కేతిరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా రాజు, ముంజ రమేష్ గౌడ్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అక్రమ జిలటిక్స్ ట్రాక్టర్ పట్టివేత

**సూర్య చందుర్తి**





చందుర్తి మండలం సనుగుల - లింగంపేట గ్రామాల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జి లటిక్స్ ట్రాక్టర్ ను చందుర్తి పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు, మండలంలో విచ్చలవిడిగా జిలేటిక్స్ ట్రాక్టర్లు సంచరించడంతో పక్క సమాచారం మేరకు చందుర్తి ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని ఇందులో 24 డెకరేటర్స్, 16 స్లారీ కంకు లు, రెండు బైండింగ్ వైర్స్ కట్టలు, ఒక డైనమా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు, రామారావు పల్లెలో నివాసం ఉంటున్న మల్లయ్య తన కంప్రెసర్ ట్రాక్టర్ ను యజమాని రాజిరెడ్డి వ్యవసాయ బావిలో పేలుళ్లు పేల్చేందుకు సిద్ధం కాక పోలీసులు పట్టుకున్నారు, ట్రాక్టర్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. డిస్టిక్ బాంబు స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి శూన్యం

**- బిఆర్ఎస్ హయాంలోని కరీంనగర్ అభివృద్ధి - మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**- కేంద్రంలో ఎవరున్నా నిధులు అడుగటోడు , తెచ్చేటోడు కావాలి - కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డబుల్ ఇంజన్ సర్కారు అని చెప్పుకునే బీజేప ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని.. బిఆర్ఎస్ హయాంలోనే కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో భాగంగా కరీంనగర్ సప్తగిరి కాలనీలోని మానేరు వాకింగ్ ట్రాక్ పైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ అభివృద్ధి ని చూసి బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గారిని రాను న్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. బిఆర్ఎస్ హయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు.. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత వినోద్ కుమార్ కి దక్కుతుందని వెల్లడించారు. మానేరు తీరంలో వాకింగ్ ట్రాక్ ను అద్భుతంగా



తీర్చి దిద్దామని వెల్లడించారు. కరీంనగర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నగరవ్యాప్తంగా 14 వాకింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేశామని వెల్లడిం చారు.. పార్లమెంటులోప్రజల పక్షాన కొట్లాడి నిధులు తీసుకొచ్చేందుకు పోరాటం చేసే ఎంపీలు ఉండాలని అన్నారు.. ఇప్పటికే నగరా నికి మానేర్ రివర్ ఫ్రంట్ తోపాటు టిటిడి ఆలయం నిర్మాణానికి 25 కోట్ల నిధులు తీసు కొచ్చారని వెల్లడించారు.. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ కు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు

**కేంద్రంలో ఎవరున్నా నిధులు అడుగటోడు - తెచ్చేటోడు కావాలి**

**- కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్**

వినోద్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొట్లాడి నిధులు తీసుకొచ్చి సత్తా ఉన్న అభ్యర్థి కే ఓటేయ్యాలని అన్నారు. కరీంనగర్ ను వైబరెంట్ సిటీగా తీర్చి దిద్దెం దుకు కృషి చేస్తానని వెల్లడించారు.ప్రజల ఆకాం క్షల మేరకు కరీంనగర్ నుఅన్నిరంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు.. ఎమ్మెల్యే ఎంపీబిఆర్ ఎస్ పార్టీకి చెందిన వారైతే అభివృద్ధిలో పరిగెడుతుందని అన్నారు.. తాను 2014-19 ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ అభివృద్ధిపై దృష్టి పెట్టి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు.. జాతీయ రహదారుల హబ్‌గా మార్చడం.. హైదరాబాదు నుండి సిద్దిపేట సిరిసిల్ల వేములవాడ మీదుగా రైల్వే లైన్ ను సాంక్షన్ చేయించడం జరిగిందని అన్నారు.ఇప్పటివరకు సిద్దిపేట వరకు రైలు



నడుస్తుందని వచ్చే డిసెంబర్ 2025 సంవత్సరం వరకు కరీం నగ ర్ నుండి హైదరా బాదు కు నేరుగా వెళ్లే విధం గా పనులు చేపట్టామని.. పనులన్నీ చివరి దశ లో ఉన్నాయని గుర్తు చేశారు. కరీంనగర్ ను విద్యా కేంద్రంగా మార్చాలని సంకల్పంతో కేంద్ర ంలోని ట్రిబుల్ ఐటీ కోసం టిఆర్ఎస్ హయం లో50 ఎకరాల భూమిని కూడా కేటాయిం చామని అన్నారు. దురద ృష్టవశాత్తు తాను ఎంపీగా ఓడిపోవడంతో గెలి చిన ఎంపీ ఆ పనులపై దృష్టి పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉన్న తనను రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని నగర ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ,కార్పొరేటర్లు తోట రాములు, దిండిగాల మహేష్, ఐలేందర్ యాద వ్, చాడగొండ బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏవి రమణ ,నాయకులు కర్ర సూర్య శేఖర్, జక్కుల నాగరాజు, సిద్ధం వేణు, బొబ్బటి శ్రీకాంత్ , దూలం సంపత్ గౌడ్, రవి నాయక్ సాయి, శ్రీహరి,రాజు తదితరులు ఉన్నారు.



## పదవ పరీక్ష కేంద్రాలలో జోరుగా "మాస "కాపీ?

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో కేశవపట్నం, తాడికల్, మెట్టుపల్లి , మొలంగూర్ గ్రామాల్లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో "మాస్ కాపీ "జోరుగా సాగుతంది. మూడు పువ్వులు ఆరుకాయలుగా అన్న చందంగా జరుగుతు న్నాయి. కేశవప ట్నంలో ప్రైవేట్ పాఠశాలలు ఉండడంతో ఈ పరీక్షల్లో కాఫీలు జోరుగా జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఈ కాపీల వలన భారీగా నష్టపోతున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కొంతమంది ఉపాధ్యాయులను, (ఇన్విజిలేటర్) లను కొంతమంది పోలీస్ లతో కుమ్మక్కయినారని ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారానికి అనుకూలంగా రెండు మూడు సంఘటనలు జరిగినాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు కాఫీ జరుగుతుండగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏ మాత్రం జరగడం లేదు. ఇందులో ఎస్సీ విద్యార్థులకు ఓ టీచర్ పక్షవాతం వయసు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల టెన్ జిబి ర్యాంకులు ఈ కాపీలు జరుగుతున్నాయి. జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలలో ఇలాంటి ఆటంకాలు లేకుండా చూస్తున్నామని చెబుతున్నారు. కానీ ఆచరణలో ఇందుకు భిన్నంగా పరిస్థితి ఉందని కేశవపట్నం లో ప్రచారం జరుగుతుంది. జిల్లాస్థాయి స్క్వార్డు ఈ నాలుగు పరీక్ష కేంద్రాలలో నిఘా వేయవలసిన అవసరం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో సజావుగా సక్రమంగా పరీక్షలు జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

## సార్.. గిరాకీల్లేవ్..

**-అప్పులు కట్టలేకపోతున్నాం.. ఇల్లు గడిచే పరిస్థితి లేదు..**

**- మమ్మున్ని ఆదుకోండి**

**- బండి సంజయ్ కు ఆటో డ్రైవర్ల మొర**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"సార్ గత మూడు నెలలుగా గిరాకీల్లేవు. ఫైనాన్స్ తెచ్చి ఆటోనడుపుతున్నం. అప్పులకు వడ్డీలు కూడా కట్టేలేకపోతున్నం. అంతంత మాత్రమే గిరాకీలు వస్తున్నయ్. బడి పిల్లలను తీసుకెళుతుండటంతో వాళ్లిచ్చే డబ్బులతో ఇల్లు గడుస్తోంది. ఎండాకాలం సెలవులు రాబోతున్నయ్. బడి పిల్లల గిరాకీ కూడా ఉండదు%ాా% అసలు అప్పులు బాధ దేవుడెరుగు.. ఎట్లా బతకాలో కూడా అర్ధం కావడం లేదు"కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఎదుట ఆటోవాలాలు పెట్టుకున్న మొర ఇది. బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని సెయింట్ జాన్స్ స్కూల్ వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటో డ్రైవర్లను కలిశారు. వారితో కలిసి ఛాయ్ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పించడంతో తమకు గిరాకీ లేకుండా పోయిందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇన్సూరెన్స్ కూడా చెల్లించే పరిస్థితి లేదన్నారు. ఒకవైపు ట్రాఫిక్ పోలీసుల వేధింపులు కూడా ఎక్కువయ్యాయని వాపోయారు. రాబోయే రెండు నెలలపాటు స్కూళ్లు కూడా ఉండవని, తమకు ఇల్లు కూడా కష్టమయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ాా%."మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మంచిదే. అదే సమయంలో మిమ్ముల్ని (ఆటో డ్రైవర్లను ఉద్దేశించి) కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఉపాధికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది."అని అభిప్రాయపడ్డారు. బాధపడాల్సిన అవసరం లేదని, ఈ విషయాన్ని ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెల్లి ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు క్రుషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## ఎంపీగా అవకాశం ఇవ్వండి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ ఎంపీ గా ఒకసారి అవకాశం ఇవ్వాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. ఆదివారం జగిత్యాలలోని ఇందిరా భవన్ లో మోతే బీఆర్ఎస్ ఎంపిటీసీ రోక్కం రాజ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు కుల సంఘాల నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలువాలని కోరారు. అవకాశం కల్పించండి, ఎంపీ గా గెలిపిస్తే, మరింత అభివృద్ధి చేస్తా అని భరోసా నిచ్చారు. పంచాయతీ సమితి ఎన్నికల నుండి రాజకీయాలకు అతీతంగా ప్రజలు అండగా నిలిచారన్నారు. మాస్టర్ ప్లాన్ లో మోతే చేర్చాల్సిన అవసరం ఏముందన్నారు.. రాజకీయాలకు అతీతంగా రోడ్లు ఎక్కి, ఉద్యమిస్తే వెనకడుగు వేశారు. మాస్టర్ ప్లాన్ లో గ్రామాల్ని



చేర్చింది ఆయనే నిలిపి వేసింది ఆయనే అన్నారు.జగిత్యాల పట్టణానికి పరిమితం చేసేలా, గ్రామాలకు సంబంధం లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డీ ఆధ్వర్యంలో సంవత్సరానికి ప్రతి ఇంటికి 30,000 లబ్ది చేకూరుతుందని అన్నారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయం పై ఆధాపడే ప్రతి ఒక్కరూ రైతే. దేశంలో ప్రధాన ఉత్పత్తి రంగం వ్యవసాయం, వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తేనే దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పార్టీ పై ఉంది. ఉత్తర తెలంగాణ తాగు నీరు, సాగు నీరు కు అందని పరిస్థితి నుండి ఎస్ఆర్ఎస్పీ తో సస్యశ్యామలం అయిందని,.చివరి భూములకు నీరు అందడం లేదని, బావుల పై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులకు భారం కాకూడదని వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్ ప్రవేశపెటా రన్నారు. బీఆర్ఎస్ పాలనలో మిల్లర్ల దోపిడీ పెరిగిందని, మళ్లీ రైతు రాజ్యం వచ్చింది. తరుగు లేకుండా ధాన్యం తూకం వేయిస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల రూరల్ ఎం పీ పీ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు గంగాధర్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, పిట్ట మల్లేశం, పిట్ట లింగా రెడ్డి, సంగేపు మల్లా రెడ్డి, దాసరి పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదు గ్రామాలకు వేమునూర్ పంప్‌హౌస్ నీటి విడుదలకు ఆదేశం

**- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

**సూర్య ఎండపల్లి**

ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, శనివారం కలిసి నీటి సమస్య వివరించగ తక్షణమే నీటిని విడుదల చెయ్యాలని అధికా రులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది..ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం వేంనూరు పంప్ హౌస్ నుండి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐదు గ్రామ ల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగి ంది. వెల్గటూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తాటిపర్తి శైలంద ర్ రెడ్డి ఐదు గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడ్, ముత్తునూరు ఎంపిటిసి మంజుల, పూదిరి రమేష్ ,బాలసాని మల్లేశం గౌడ్ ,లింగారెడ్డి ,సురేష్, అనిల్, గంధ్ర, శ్రీకాంత్ రావు ,సందీప్ రెడ్డి ,గోల తిరుపతి



,గుమ్ముల వెంకటేష్ ,గాజుల విజయ్ సోమిశెట్టి రమేష్ ,గెల్లు శ్రీనివాస్, మన్నె జితేందర్, వెంకటస్వామి, దావుల శశి ,శ్రీనివాస్ ,గంగాధర్ సురేష్ ,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ.. ఆనందాల కేళీ..!!



- సహజ వర్ణం
- సకల హితం.!
- మరక లేకుండా జీవిద్దాం..
- సమానత్వానికి ప్రతీక..
 నేడే హెూలీ పండుగ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వసంతకాలంలో వచ్చే హెూలీ పండుగ ప్రకృతి మార్పునకు చిహ్నం చెట్ల ఆకులు రాలిపోయి చిగురించే కాలం ఇది మోడు బారిన ప్రకృతి రంగుల పూలతో శోభాయమానంగా సింగారించుకొని వసంతున్ని స్వాగతిస్తుంది..హెూలీ అంటేనే రంగుల పండుగ కుల, మత, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా సమానత్వాన్ని చాటే పండుగే హెూలీ పండుగ. పూర్వం ఈ పండుగను వసంత కామ మహెూత్సవము అని పిలిచేవారు మనసులో దురహంకారాన్ని కాముడీ రూపంలో దగ్ధం చేసే పండుగగా.. ప్రకృతి మనిషికి మంచి నేస్తాన్ని చూపే వర్ణ చిత్రంగా హెూలీ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను ప్రతి ఏడాది పాల్గున శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు. ఈ రోజు ఊరువాడ, పిల్లా పెద్ద ఆనందోత్సవాల కేరింతల మధ్య రంగుల చల్లుకుంటూ మునిగితేలుతారు. పండుగ ఏదైనా దానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఒకటి రైతులదైతే మరొకటి బంధాలను తెలిపేది. అలాగే హెూలీ సామాజిక పండుగ దీనికి పూజలు పురస్కారాలు లేవు పిండివంటల ముచ్చట అసలే లేదు గుప్పెడు రంగును చేతిలో పట్టుకొని ఆత్మీయులు సన్నిహితులు స్నేహితులపై చల్లుతూ, పూస్తూ గుండెల్లో ఉండే భావాలను సంతోషాన్ని వ్యక్తం చేసే వేడుక హెూలీ పండుగ. హెూలీ వేడుకలకు తెలుగు ప్రజలు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారు కలెక్టర్..అయిన బంట్రోతైన.. రంగులు చల్లుకొని అభినందనలు తెలుపుకుంటారు అదే హెూలీ ప్రత్యేకత.

### హెూలీ వెనుక పురాతన గాథ.

రాక్షస రాజైన హిరణ్యకషపుడు బ్రహ్మ వరముతో విష్ణుమూర్తి మీద కోపముతో హద్దులు మరచి దేవతలను, మునులను అనేక రకాలుగా హింసించేవాడు. దీంతో విష్ణుమూర్తి ప్రభావముతో హిరణ్యకశుపునికి ప్రహ్లాదుడు జన్మిస్తాడు. అనుక్షణం హిరణ్య కశిపుని శత్రువైన విష్ణుమూర్తిని ద్యానించేవాడు ఇది ఇష్టం లేని హిరణ్య కశపుడు అనేక రకాలుగా ప్రహ్లాదుని చంపాలని ప్రయత్నించి విఫలమవుతాడు. మరో ప్రయత్నంగా తన చెల్లెలైనా హెూలీకను ప్రహ్లాదున్ని చంపడానికి పంపుతాడు. ప్రహ్లాదుడు తనను రక్షించమని విష్ణుమూర్తిని వేడుకోగా విష్ణువు ప్రభావంతో హెూలిక మరణిస్తుంది. హెూలిక మరణించినందుకు గుర్తుగా ఆనందోత్సవాలతో హెూలీ జరుపుకుంటారని పురాణ గాథల్లో ప్రచారంలో ఉంది.



### రసాయనక రంగులతో జాగ్రత్త.

హెూలీని సహజ రంగులకు బదులు రసాయనిక(కృత్తిమం) రంగులు వాడడం వల్ల అనర్ధాలు వస్తాయని పదేపదే పలుమార్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఏడాది కృత్తిమరంగుల మూలంగా ఇబ్బందులు కొని తెచ్చుకునే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రమాదకర రంగులను వాడకుండా ప్రభుత్వం నిషేధించాలనే డిమాండ్ ఉంది. ఆచరణలో సాధ్యమా అనే ప్రశ్న కూడా వినవస్తుంది. కృత్తిమ రంగుల మూలంగా జరిగిన నష్టం గూర్చి ప్రచారం జరిగితే కష్టమేమీ కాదు.మెరిసే గుణం కలిగిన రంగుల్లో గాజుపొడి, మైకా కలిపి చల్లడం వల్ల చూపు మందగించే ప్రమాదము లేకపోలేదని మార్కెట్లో ప్రస్తుతం రసాయనక రంగులు దొరుకుతున్నాయని వాటిలో గాజుపొడి, ఆమ్లాలు, ఖనిజాలు ఉండడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం అధికంగా ఉంది.

### బంధాలు బలపడతాయని విశ్వాసం.

శ్రీకృష్ణుడు బృందావనంలో గోపికలతో రంగులు, తీరొక్కపూలతో హెూలీ జరుపుకున్నట్లు పురాణాల్లో ఉంది. అదేవిధంగా శ్రీరాముడు తన రాజ్యంలోని పసివారిని హెూలీకా అనె రాక్షసి సంహరించేదని ఆమెను ప్రసన్నురాలిని చేసుకోవడానికి ఆమెను పూజించి ఉత్సాహవం చేయమని ఆదేశించేవాడని ఓ కథలో ఉంది. హెూలీ రోజు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం వల్ల సౌభాగ్యాలు ప్రేమలు వెల్లివిరిసి అనుబంధాలు బలపడతాయని ప్రగాఢ విశ్వాసం.

### సహజరంగులే శ్రేయస్కరం.

ఈ సీజన్లో మోదుగు పూలు విరివిగా పూస్తాయి ఆ పూలను సేకరించి వేడి నీటిలో ఉడకపెట్టి వడకడ తారు ఇలా.. వచ్చిన ఎరుపు కాషాయ రంగు నీళ్లను చిన్న పెద్ద అనే లేకుండా చల్లుకుంటే ప్రమాదం ఏమి ఉండదు. ప్రకృతి నుంచి లభించే ఆకులు, పూరెక్కళతో తయారుచేసిన రంగులతో హెూలీ జరుపుకుంటే చర్మం మృదువుగా ఉంటుంది. రుతువుల మార్పిడి కారణంగా బ్యాక్టీరియా వైరస్ లను అదుపులో పెట్టేందుకు పసుపు రంగు ఎంతగానో ఉపయోగపడుతుంది.హెూలీ రోజు కోపతాపాలకు తావు లేకుండా క్షమాగుణముతో అందరు వ్యవహరించడమే ప్రత్యేకత. ప్రకృతి నుండి వచ్చే సహజ సిద్ధమైన రంగు వాడటం ఎంతో మేలని పర్యావరణ ప్రేమికులు వైద్యులు సూచిస్తున్నారు. డాక్టర్లు రంగులను కంట్లపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతూనే ఉన్నారు.

### - పాటించాల్సిన జాగ్రత్తలు.

హెూలీ వేడుకల్లో రంగులు కళ్ళకు హాని కలిగించకుండా రక్షణ కవచాలు, అద్దాలు, మాస్కులు ధరించడం శ్రేయస్కరం. కళ్ళల్లో రంగు పడి మంట రావడం, నీరు రావడం, కళ్ళు ఎరుపెక్కడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. రసాయనాలతో శరీరానికి ఏదైనా ప్రమాదం సంభవిస్తే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు. ముందుగా తలకు శరీరానికి నూనె రాసుకుంటే శుభ్రం చేసేటప్పుడు రంగులు సులభంగా తొలగిపోతాయి. గోరువెచ్చని నీటితో శరీరంపై పడిన రంగులను శుభ్రం చేసుకోవడం మంచిది. రంగులు చల్లుకున్నాక స్నానానికి వెళ్లి చెరువులోని నీటి కాలుష్యానికి కారకులు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు రంగులు కొనుగోలు చేసే టప్పుడు వాటి వివరాలను అడిగి తెలుసుకుని సాధ్యమైనంతవరకు నాణ్యమైన రంగులు కొనుగోలు చేయండి.

---

# 'కాకా' కుటుంబాన్ని విమర్శించే స్థాయి గోమాస, కొప్పులకు లేదు

## -కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్?

**సూర్య-గోదావరిఖని:**

పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సుధీర్ఘ కాలంగా.. నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేస్తున్న దివంగత నేత జి.వెంకట స్వామి (కాకా) కుటుంబాన్ని విమర్శించే స్థాయి బిజెపి ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్?కు, బీఆర్?ఎస్? ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్?కు లేదని కాంగ్రెస్? పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్? ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీగా నాలుగు సార్లు గెలిచిన కాకా కేంద్ర మంత్రిగా, ఒక సారి ఎంపిగా గెలిచిన వివేక్? పెద్దపల్లి పార్లమెంట్? పరిధిలో జాతీయ రహదారులు, వంతెనల నిర్మాణంతో పాటు రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన విషయాలను గుర్తు చేశారు. మూసివేసిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని బీఐఎఫ్?ఆర్? నుంచి బయటకు తీసుకువచ్చి రూ.10 వేల కోట్ల అప్పును మాఫీ చేయించి నేడు గ్యాస్? ఆధారిత ఎరువుల కర్మాగారంగా ప్రారంభం కావడానికి తమ వంతు కృషి చేశారని వివరించారు. అలాంటి కుటుంబం నుంచి ప్రస్తుత పార్లమెంట్? ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న కాకా మనవడు వంశీకృష్ణను గెలిపించుకునేందుకు పార్లమెంట్ నియో జకవర్గ ప్రజలు సిద్దంగా ఉన్నారని, ఇటువంటి సమయంలో బిజెపి, బీ ఆర్ఎస్ అభ్యర్థులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టి పరేశారు. కాకా కుటుంబాన్ని రాజకీయంగా ఎదు ర్కోలేక బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్? ఇటీవల చేసిన అసత్య ఆరోప ణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధన్వాడ గూడూరు నుంచి ప్రజలు తరిమికొడితే వెళ్ళిన గోమాస శ్రీనివాస్? నేడు రాజకీయ లబ్ధి కోసమే కాకా కుటుంబంపై విమర్శలు చేసు ్తన్నారని, ఇది సరైంది కాదని ఆయన హితవు పలికారు. ల్యాండ్? బ్రోకర్?గా మారిన అవకాశవాది గోమాస శ్రీనివాస్? ఎవరో పెద్దపల్లి పార్లమెంట్? ప్రజలకు తెలియదని, బిజెపి నుంచి ఎంపీ టిక్కెట్? కేటాయించడంతో ఆ పార్టీకి చెందిన నేతలే ఆయనను గుర్తు పట్టే స్థితిలో లేరని అన్నారు. గడిచిన పది సంవత్స రాలుగా అధికారంలో లేకపో యినా వివేక్? వెంకట స్వామి సామాజిక సేవా కార్యక్రమాలలో వెనుకంజ వేయలేదని, కోవిడ్? సమ యంలో ప్రజలకు సేవ చేస్తూ వారికి అండగా నిలిచారని, అనేక గ్రామా లలో విశాక ట్రస్ట్? ద్వారా బోర్? వెల్?లు ఏర్పాటు చేయించారని, చాలా స్కూళ్ళకు బెంచీలు, ఇతర ఉపయోగపడే వస్తువులను అందజేసిన ఘనత వివేక్? వెంకట స్వామి కుటుంబా నిదని చెప్పుకొచ్చారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంలో పద ేళ్ళుగా మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్? జిల్లా ప్రజలకు, సింగరేణి కార్మికు లకు చేసిందేమీ లేదని ఆరోపి ంచారు. వివేక్? వెంకటస్వామి చేసిన సేవలో కనీసం 10 శాతం కూడా గోమాస శ్రీనివాస్?, కొప్పుల ఈశ్వర్? సేవ చేయలేదనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్? పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, ఆయన గెలుపును ఎవరు అడ్డుకోలేరని, ఈ విజయాన్ని కాబోయే ప్రధాని రాహుల్? గాంధీకి గిఫ్ట్?గా ఇచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని మల్లికార్జున్ తెలిపారు.

---

# వయోవృద్ధుల చట్టం పై అవగాహన సదస్సు.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులకు,వివిధ యువజన, విద్యార్థి జేఏసి ప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో జరిగిన ఈ అవగాహన సదస్సు లో సీనియర్ సిటీజేన్స్ కు విశిష్ట సేవలందిస్తున్న కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం, విశిష్ట రక్త సంధాన కర్త కటుకం గణేష్ లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హరి అశోక్ కుమార్ సంఘ ప్రతినిధులు పట్టు శాలువాలతో,టాస్కా అవార్డులతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిరాదరణకు గురవుతున్న వయోధికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కొందరు కొడుకులు, కోడళ్లకు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత్ రెడ్డి లు కౌన్సెలింగ్ ఇచ్చారు. సీనియర్ సిటీజేన్స్ కు అండగా ఉంటూ ఆర్డీవోలకు ఫిర్యాదులు అందజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న సీనియర్ సిటీజేన్స్ సంఘాల జిల్లా, డివిజన్, మండల, గ్రామ ప్రతినిధులైన 26 మందిని టాస్కా మెమోంటోలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్ చారి,దిండిగాల విట్ఠల్,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జీ.రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ, సైఫోద్దీన్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,జగిత్యాల డివిజన్అధ్యక్షుడు బి.రాజేశ్వర్,పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,విద్యార్థి జెఎసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి,జిల్లా బీసీ యువజన జేఏసీ జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్, జిల్లా, డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రంగ వల్లుల ఖేలి... వసంతపు వలపుల హెూలీ

## - ఉల్లాసంగా ఉత్సాహంగా హెూరెత్తించే హెూలీ పండగ నేడు

**సూర్య,రాయికల్**



యువతి యువకులు..చిన్నా పెద్దలు తేడా లేకుండా,కులమత బేధం చూడకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా, హుషారుగా, హెూరెత్తించే నృత్యాలతో,రంగవల్లుల మేలవింపుల ఖేలి, సంతోషాల సవ్వడి హెూలీ పండుగ నేడు.వదిన మరదళ్ల,బావ బామ్మర్దుల, తాతా మనుమల అమ్మమ్మ మనవరాళ్ల,బావ మరదళ్ల సరసాల సవ్వడి లేపుతూ,పిల్లలు పెద్దలు తారతమ్యం లేకుండా తీరొక్క రంగులతో రంగవల్లులను వెదజల్లుతూ జరుపుకునే హెూలీ దేశమంతా ఘనంగా జరగనుంది.గ్రామ పట్టణ భేదం లేకుండా కలిసికట్టుగా జరుపుకునే పండుగ హెూలీ పండుగ.

**హెూలీ పండగ పురాణ ప్రాశస్త్యం...**

పురాణాల ప్రకారం చూస్తే హెూలికా అనే రాక్షసి మంటల్లో మాడి మసై పోయిన సందర్భంగా హెూలీ జరుపుకుంటారు.హెూలీ పండుగ రంగుల పండుగ. అదో ఆనంద కేళీ.ప్రజలు ఎంతో ఇష్టంగా కాముడి దహనం, దూండీ, రంగోలీల్లో పాల్గొనే పండుగ. వసంతాగమనంలో వస్తుంది ఈ రంగుల హెూలీ. గజగజా వణికించిన చలికి టాటా చెబుతూ,వేసవి వెచ్చదనంలోకి అడుగుపెడుతున్న వేళ హెూలీ వస్తుంది. వసంత రుతువులోకి కాలం అడుగుపెడుతున్న కొన్ని రోజుల ముందు హెూలీ జరుపుకుంటాం.ఆ రుతువుకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతాం. భారతీయ పండుగల్లో హెూలీ మరీ ప్రత్యేకం. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు హెూలీని ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. పురాణాల ప్రకారం చూస్తే హెూలికా అనే రాక్షసి మంటల్లో మాడి మసై పోయిన సందర్భంగా హెూలీ జరుపుకుంటారు.విష్ణు భక్తుడు ప్రహ్లాదుడి తండ్రి హిరణ్యకశ్యపుడు,ప్రహ్లాదుడిని చంపడానికి రాక్షసి హెూలికా ప్రయత్నిస్తుంది.ప్రహ్లాదుడు విష్ణు భక్తుడు కావడం,తనని మాత్రమే పూజించాలన్న తన మాట వినకపోవడంతో హిరణ్యకశ్యపుడే తన ప్రహ్లాదుడిని చంపాలని ఆదేశాలు ఇస్తుంటాడు. ఈ క్రమంలో ప్రహ్లాదుడిని హెూలికా మంటల్లో వేస్తుంది. అయితే, ప్రహ్లాదుడిని విష్ణు రక్షిస్తాడు. ఆ మంటల్లో హెూలికా పడి కాలిపోతుంది.దీంతో అప్పటి నుంచి ప్రజలు హెూలి పండుగను జరుపుకుంటారని హిందువుల నమ్మకం. హెూలీ పండుగ జరుపుకోవడం వెనుక హెూలికా దహనం కథ మాత్రమే కాదు మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది.శివుడు తపస్సులో ఉంటాడు, ఆ దేవదేవుడికి ఆటంకాలు కలిగించడానికి పూల బాణాలు వేస్తాడు కామదేవుడు.దీంతో శివుడు ఆగ్రహంతో కామదేవుడి శరీరాన్ని నాశనం చేస్తాడు.మూడో కంటిని తెరిచి అతడి శరీరాన్ని కూడా బూడిద చేస్తాడు.తన భర్త కామదేవుడిని బతికించాలని రతీ దేవి ప్రార్థన చేస్తుంది. కరుణామయుడైన శివుడు, చివరకు కామదేవుడికి ఊపిరి ఊదుతాడు. అందుకే హెూలీ ముందు రోజు కాముడి దహన వేడుకలు జరుపుకుంటాం. కళ తప్పుతున్న హెూలీ పండుగ.. రంగవల్లుల హెూలీ కళ తపుతుంది నేడు. యువతీ యువకులు ప్రకృతి ప్రసాదించిన రంగులను వదిలేసి రసాయన రంగుల వలలో చిక్కి వ్యాధుల బారిన పడుతున్నారు. గతంలో ప్రకృతి ప్రసాదించిన పసుపు,గోగుపువ్వు, కుంకుమ మొదలగు మొక్కలు చెట్లనుండి లభించిన రంగులతో హెూలీ పండగ జరుపుకుంటే నేడు వివిధ రకాల రసాయనాలతో తయారుచేసిన పొడి రంగులను చల్లుకుంటూ సంతోషకరమైన పండుగను, అనారోగ్యాలు కలిగించే పండుగగా మారింది. అంతేకాకుండా కొన్ని గ్రామాలలో యువకులు శృతిమించి చేసిన హెూలీ ఉత్సవాలు ప్రాణాల మీదకు కూడా తెచ్చిన సంఘటనలు ఉన్నాయి. యువతి యువకులు హెూలీ పండుగను ప్రకృతి ప్రసాదించిన రంగులతో ఉల్లాసంగా జరుపుకొని, ఉత్సాహంగా ఉండాలని పెద్దలు హితవు పలుకుతున్నారు. సంతోషాన్ని శృతిమించకుండా చేసుకుంటే, పండుగ పసందుగా ఉంటుంది. రంగవల్లుల కేలి,మదినిండా సంబరంతో జగమంత పరిఢమిల్లుతుంది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఎస్ఎస్సి 2002 2003 బ్యాచ్ జడ్.పి.హెచ్.ఎస్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా ,మరి కొంతమంది వ్యాపారం ,ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు .గంగాధర మండలం ఘర్షకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 – 2003 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు అలింగానాల నడుమ నాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.



విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలకు నూతన కోర్టు మంజూరు

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రానికి జూనియర్స్ జడ్జి కోర్టు ఏర్పాటు కు జీవో ఇవ్వడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో రోజుల పోరాటం ద్వారా ఓదెల కు నూతన కోర్టు మంజూరు చేశారని హైకోర్టు న్యాయవాది పులి దేవేందర్ రెడ్డి, సుల్తానాబాద్ కోర్టు న్యాయవాది అంబాల రాజు, మూల శ్రీధర్, గూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఎల్ల స్వామి గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయశాఖ మంత్రిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రిజిస్టర్ జనరల్, న్యాయశాఖ కార్యదర్శికి అనేక సందర్భాల్లో తెలియజేశారు, దాంతో సానుకూలంగా స్పందించిన న్యాయశాఖ మంత్రి కోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి నీ ఆదేశించగా నూతన కోర్టు ఏర్పాటుకు జీవో నెంబర్ 13 ఇచ్చిందని, హైకోర్టు న్యాయవాది అంబాల రాజు, మూల శ్రీధర్ రెడ్డి తెలిపారు, కోర్టు ఏర్పాటు వలన కేసులు సత్వరమే పరిష్కారం జరిగి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్టు ఏర్పాటు సహకరించిన వారికి ఓదెల మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు ఎంపీపీకి ఆహ్వానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకొని గుడి పున:నిర్మాణ దాత, విగ్రహ దాత, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ని ఆదివారం గౌడ సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కువైట్‌లో తెలంగాణ వాసుల ఇఫ్తార్ విందు

**సూర్య జగిత్యాల**



ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కువైట్ దేశంలో ఆదివారం తెలంగాణ వాసులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముర్గబ్ ప్రాంతంలో ప్రార్తనల అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ఉపవాస దీక్షను విరమంచారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ హైదరాబాద్ అసోసియేషన్ సభ్యులు ఖద్దూస్, ఇనాయతుల్లా, ఇబ్రహీం ఇమ్రాన్, మొహమ్మద్ భాయ్, ఘౌస్ భాయ్, మహమ్మద్ సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ డ్రైవర్ కి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 ప్రాజెక్టులోని బేస్ వర్క్షాప్ డంపర్ సెక్షన్ లో క్యాంపర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న పడాల శ్రీనివాస్ కు రూ.21500/- బేస్ వర్క్షాప్ ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేశారు. డ్రైవర్ పడాల శ్రీనివాస్ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతున్నందున వారికి వర్క్షాప్ ఉద్యోగులందరు కలిసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివైఎస్ ఐ . శ్రీనివాస్, డా. జక్కుల దామోదర్ రావు, నక్క రమేష్, అమరేందర్ రావు, కచ్చకాయల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కామ దహనం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లో దోబివాడలో జరిగిన కామ దహనంలో కార్యక్రమంలో పాల్గొన నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, జయంత్, సంజయ్, హరిష్, తదితరాలు పాల్గొన్నారు.

# మహాత్మ నగర్ లో కామదహన కార్యక్రమం



**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో గ్రామస్తులు హెూలీ పండుగ సందర్భంగా కామదహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శెట్టి కనకయ్య ,శెట్టి మల్లయ్య ,ముసినిపట్ల నాగేందర్ బోనాల వెంకటేష్ ,పిల్లలు పాల్గొన్నారు.

